క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీని గెలిపించండి


ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి


ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్

దెందులూరు: ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం అభివృద్ధి, సంక్షేమం జరిగేందుకు వైఎస్సార్‌సీపీని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ కోరారు. ఆదివారం దెందులూరు ఎమ్మెల్యే కార్యాలయంలో వారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాలతో పాటు పూర్తి చేసిన అభివృద్ధి పనులు, గత టీడీపీ హయాంలో పాలనను గుర్తెరిగి ప్రజలందరూ వ్యత్యాసాన్ని గమనించి వైఎస్సార్‌సీపీని బలపరచాలని కోరారు. ఓటర్లు ఉదయాన్నే పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలని వారు కోరారు.

వైఎస్సార్‌సీపీకి మెండుగా ప్రజల మద్దతు


పుప్పాల వాసుబాబు

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి ప్రజలమద్దతు మెండుగా ఉంది. నియోజకవర్గంలో రెండులక్షల పైనే ఓటర్లు ఉన్నారు. అందులో సంక్షేమ పథకాలు అందుకున్న వారు సింహభాగంగా ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుబాబు నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన వాడు కావడంతో వారితోపాటు అన్ని వర్గాల ప్రజలు ఆయనకు మద్దతుగా నిలిచారు. నియోజకవర్గంలోని ముస్లిం, మైనారిటీ వర్గాలు టీడీపీ, జనసేన కూటమికి దూరమయ్యా రు. వారంతా పూర్తిస్థాయిలో నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి అనుకూలురుగా మారారు.

అవినీతిరహితంగా పాలన

అయిదేళ్లలో ఎమ్మెల్యేగా వాసుబాబు నిస్వార్థపరుడిగా పేరు తెచ్చుకోవడమే కాకుండా అవినీతి రహితంగా ప్రజలకు సేవలందించారు. గడపగడపకు ప్రతి ఇంటికీ ఆయన రెండు నుంచి మూడుసార్లు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించారు. ఆక్వా సాగుకు కరెంట్ సబ్సిడీ విషయంపై వాసుబాబు ప్రతిపాదనతోనే స్టేట్ పాలసీగా మారింది. నియోజకవర్గంలో సీఎం జగన్ సభ నిర్వహించినప్పుడు నియోజవర్గ అభివృద్ధికి వాసుబాబు అడిగిన అన్ని వరాలకు సీఎం జగన్ సానుకూలంగా స్పందించి వెంటనే వాటికి సంబంధించిన ఆదేశాలిచ్చారు.

బడుగు, బలహీన వర్గాలకు మేలు

సంక్షేమ పథకాలు పొందిన బీసీ వర్గాల ప్రజల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే మేలు చేసిందనే భావన ఉంది. పథకాల కారణంగా ఆర్థికంగా నిలదొక్కుకున్నామనే అభిప్రాయాన్ని పేద కుటుంబాలు వ్యక్తం చేస్తున్నాయి. దళిత, పేద కుటుంబాలు వైఎస్ జగన్ వైపునే నిలవనున్నారు. చేయూత పథకంలో లబ్ధిపొందిన వారు ఇళ్ల స్థలాలు పొందిన వారు, గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులు, రైతు భరోసా పొందిన రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు వైఎస్సార్‌సీపీకి వెన్నుదన్నుగా ఉన్నారు. వాసుబాబును ఆశీర్వదించి సీఎం జగన్‌ను బలపర్చాలనే సంకల్పాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి ఒక భక్తుడు ఆదివారం రూ.1,00,016 విరాళంగా అందజేశారు. విజయవాడకు చెందిన ఎ.రవీంద్రనాథ్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించారు. ఆలయ కార్యాలయంలో సూపరింటెండెంట్ దాతకు విరాళం బాండ్ పత్రాన్ని అందజేశారు.

ఎక్కడ ఉన్నా స్వగ్రామానికి వచ్చి ఓట్లు వేస్తాం



భీమడోలు: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది. ప్రతి ఐదేళ్లకొకసారి వచ్చే ఎన్నికల్లో ఎక్కడ ఉన్నా స్వగ్రామం గుండుగొలను వచ్చి ఓటు వేస్తాను. ప్రస్తుతం జీవనోపాధి నిమిత్తం కుటుంబమంతా హైదరాబాద్‌లో ఉంటున్నాం. ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు నాతో పాటు కుటుంబ సభ్యులు ముగ్గురూ కలిసి వచ్చాం. ఆర్థిక ఇబ్బందులు, సమస్యలు వెంటాడుతున్నా ఓటు వేయాలన్న సంకల్పంతో హైదరాబాద్ నుంచి వ్యయప్రయాసలకు ఓర్చి గుండుగొలను వచ్చాం. మాకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అంటే అమితమైన అభిమానం. గుండుగొలనులో ఈనెల 13న సోమవారం ఓటు వేస్తాం.

– గంధం లలిత, గుండుగొలను

ఓటు వేసేందుకు వచ్చా



పెదపాడు నుంచి హైదరాబాదుకు చదువుకోసం వెళ్లా. ఓటు వేసేందుకు స్వగ్రామం వచ్చా. ఎన్నికల్లో ఓటు హక్కు ద్వారా నచ్చిన వ్యక్తులను ఎన్నుకునేందుకు ఇది మంచి అవకాశం. అందుకే హైదరాబాదు నుంచి పెదపాడు వచ్చి ఓటేస్తున్నాము.

– జాగాన ఇందుమతి, పెదపాడు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం

- పేదలకు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం
- అందుబాటులో ఆధునిక వైద్య సేవలు
- వైద్య పరీక్షలకు పరుగులు తీసే పరిస్థితికి స్వస్తి
- కరోనా కష్టకాలంలోనూ అద్భుత సేవలు
- జనం గుండెల్లో నిలిచిన జగనన్న ప్రభుత్వం



భీమడోలులో రూ.2.30 కోట్లతో నిర్మించిన సీహెచ్‌సీ ఓపీ బ్లాక్


రూ.18 లక్షలతో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరం ఫుల్లీ ఆటోమేటిక్ ఎనలైజర్


వైద్య చికిత్స కోసం వచ్చిన రోగులు (ఫైల్)


డిజిటల్ ఎక్స్‌రే రిపోర్ట్ తీస్తున్న సిబ్బంది

భీమడోలు : ఏళ్ల నాటి నుంచి వసతులకు నోచుకోని ఆసుపత్రులకు జగనన్న ప్రాణం పోసారు. ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయి రూపురేఖలతో సుందరంగా తీర్చిదిద్ది వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం, గుండుగొలను పీహెచ్‌సీ, పూళ్ల పీహెచ్‌సీకి మౌలిక వసతులను కల్పిస్తూ వైద్యులు, సిబ్బందిని పెంచి రూ.కోట్లతో ఆసుపత్రులను ఆధునీకరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి వైద్య, విద్య రంగాలకు అధిక నిధులు వెచ్చించారు. గతంలో చిన్నపాటి పరీక్షల కోసం దూర ప్రాంతాలకు పరుగులు తీసే పరిస్థితి నుంచి నిశ్చింతగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ఆ సేవలను అందుకునేలా చేసారు.

భీమడోలులోని సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి

ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలులోని సామాజిక ఆరోగ్యకేంద్రం 30 పడకల ఆసుపత్రికి మౌలిక వసతులతోపాటు ఆధునిక యంత్రాలు అందుబాటులోకి రావడంతో రోగులకు ఇబ్బందుల్లేకుండా అత్యుత్తమ వైద్యసేవలు అందుకుంటున్నారు. ప్రతి రోజు 200నుంచి 250 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ఇన్‌పేషంట్లుగా 10 మందికి పైగా చేరుతున్నారు. పూళ్ల, గుండుగొలను పీహెచ్‌సీలను రూ.45లక్షలతో అభివృద్ధి చేసారు. పీహెచ్‌సీల్లో ఒక్కొక్క కేంద్రానికి గతంలో ఒక్కరే వైద్యులుండగా ప్రస్తుతం ఇద్దరిని నియమించారు. భీమడోలులో సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ బ్లాక్‌ను, మార్చురీ గదిని నాబార్డ్ నిధులు రూ 2.30 కోట్లతో 10వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆధునాతన వసతులతో సర్వాంగసుందరంగా భవనాలను నిర్మించారు. జాతీయ, రాష్ట్రీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో క్షతగాత్రులకు చికిత్సలు చేయడం, డెల్టా, మెట్ట మండలాలకు కూడలి జంక్షన్‌గా ఉండడంతో ఈ ఆసుపత్రికి ప్రాధాన్యత ఏర్పడింది. భీమడోలు సీహెచ్‌సీ పరిధిలోని భీమడోలు, ద్వారకాతిరుమల, దెందులూరు, నల్లజర్ల, ఉంగుటూరు మండలాలకు చెందిన రోగులకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

తండ్రి నిర్మించారు.. తనయుడు అభివృద్ధి చేస్తున్నారు

గత టీడీపీ హయాంలో ఇక్కడ కేవలం ఆసుపత్రిని నిర్మించి గాలికొదిసారు. జాతీయ, రాష్ట్రీయ రహదారులు విస్తరించిన భీమడోలులోని ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని వైఎస్సార్ సంకల్పించి భవనాలను నిర్మించారు. ఆసుపత్రిలోని ఇరుకైన ఓపీ బ్లాక్ వల్ల రోగులు ఇబ్బందులు పడుతున్నారు. రోగులకు సరైన వసతులు లేవు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సమస్యను గుర్తించి ఓపీ బ్లాక్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. దీనితో రూ.2.30 కోట్లు మంజూరయ్యాయి. అవుట్ పేషెంట్ బ్లాక్‌ను అధునిక వసతులు, వైద్యులకు ప్రత్యేక రూములు, ఎక్స్‌రే ల్యాబ్‌లు, వివిధ రకాల పరీక్షలకు సంబంధించిన విభాగాలను నిర్మించారు.

ఆటోమేటిక్ ఎనలైజర్‌తో వైద్య పరీక్షలు

ఆసుపత్రికి వచ్చే రోగుల్లో ఎక్కువ శాతం మందికి పరీక్షలుచేసి వైద్యులు సేవలందిస్తుంటారు. ప్రధాన పరీక్షలు చేసేందుకు పరికరాలు అందుబాటులో లేకపోవడంతో రోగులు గతంలో ఇబ్బందిపడేవారు. దీనికి శాశ్వతంగా స్వస్తి పలికేందుకు ప్రభుత్వం రూ.18లక్షల విలువగల ఆటోమేటిక్ ఎనలైజర్ మిషన్‌ను అందుబాటులో ఉంచింది. ఈ యంత్రం ఒక గంటకు 640 టెస్ట్ నివేదికలను అందిస్తుంది. దీనితో ఒక్కొక్కరోగికి చెందిన 54 వైద్య పరీక్షల ఫలితాలు ఒకేసారి పొందవచ్చు. ఆసుపత్రిలో డిజిటల్ ఎక్స్‌రే అందుబాటులోకి వచ్చింది.

వైఎస్ జగనన్నకు రుణపడి ఉంటాం



భీమడోలు ఆసుపత్రిలో వైద్య సేవలు గతంలో కంటే బాగున్నాయి. వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులను అందిస్తున్నారు. ఇక్కడ కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో అన్ని సదుపాయాల కల్పించడం చాలా సంతోషం. మా కుటుంబమంతా వైద్య పరీక్షలు కోసం ఈ ఆసుపత్రికే వస్తాం. దీనితో ఆర్థిక భారం తగ్గుతుంది. పేదలకు ఆధునిక వైద్యం అందుబాటులో తీసుకుని వచ్చిన జగనన్నకు రుణపడి ఉంటాం.

– టి.పోతురాజు, పంగిడిగూడెం

పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించారు



నియోజకవర్గాన్ని వైద్యఆరోగ్య రంగానికి ఇతోధికంగా నిధులు మంజూరుచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు. భీమడోలు సీహెచ్‌సీకి సకల సౌకర్యాలు కల్పించారు. జాతీయ, రాష్ట్రీయ రహదారులకు కూడలిగా ఉన్న ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిగా తీర్చిదిద్దారు. సీఎం జగన్ పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించి అండగా నిలిచారు. పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులను నియమించారు. నియోజకవర్గ ప్రజల గుండెల్లో జగనన్న చిరస్థాయిలో నిలిచారు.

– పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్యే, ఉంగుటూరు

ఆసుపత్రిలో అందుబాటులో వైద్యులు

ఆసుపత్రి సూపరిండెంటెంట్ గైనిక్ వైద్యురాలు, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, దంతం, దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన వైద్యులు, పిల్లల వైద్య నిపుణులు, మత్తు వైద్యులు, ఐసీటీసీ నిపుణులు అందుబాటులో ఉన్నారు. ఆసుపత్రిలో జనరల్ ఫిజీషియన్ పోస్టు భర్తీ కావాల్సి ఉంది. అన్ని విభాగాల్లో వైద్యులను అందుబాటులో ఉంచి రోగులకు సత్వర వైద్య సాయం అందేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇద్దరేసి వైద్యులను నియమించారు.


భీమడోలులో అధునాతన ల్యాబ్


చిన్నపిల్లలకు పరీక్షలు చేస్తున్న పిల్లల వైద్య నిపుణులు (ఫైల్)


గుండుగొలనులో అభివృద్ధి అనంతరం పీహెచ్‌సీ

మహిళలే కీలకం


ఎన్నికల ప్రచారంలో మహిళలు (ఫైల్)

భీమడోలు: సోమవారం నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకం కానున్నారు. నియోజకవర్గంలోని బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు నిర్ణయించనున్నారు. తాజాగా విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాలో ఉంగుటూరు నియోజకవర్గంలో పురుషుల కన్నా మహిళల ఓటర్లలే అధికం కావడం విశేషం. ఎన్నికల్లో మహిళలు ఎటువైపు మొగ్గు చూపుతారో వారు గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మహిళల ఓట్లు కీలకం కానున్న నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి మహిళాభివృద్ధికి పెద్ద పీట వేసారు. ప్రతిపక్షాలు వారిని టార్గెట్ చేసి మేనిఫెస్టో విడుదల చేసినప్పటికీ కూటమి మేనిఫెస్టోను మహిళలు నమ్మడం లేదు. జగన్‌మోహన్‌రెడ్డి తన మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని నూరుశాతం అమలు చేస్తాడనే నమ్మకం ప్రగాఢంగా నిలిచింది. జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి సీఎం అయితే మహిళలకు రెట్టింపు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు, గణపవరం మండలాల్లో 2,06,437 ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 1,01,545, మహిళలు 1,04,886 ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు ఆరుగురు ఉన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలోను పురుషులు కన్నా మహిళలే ఎక్కువగా ఉన్న ట్లు గణాంకాలు చెబుతున్నాయి.

ఉంగుటూరు నియోజకవర్గంలో ఓటర్లు

మండలం	పురుషులు	స్త్రీలు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం
భీమడోలు	25,778	27,154	1	52,933
ఉంగుటూరు	31,402	32,559	5	63,966
నిడమర్రు	18,673	18,835	–	37,508
గణపవరం	25,692	26,338	–	52,030

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది


భీమడోలులో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది


బువ్వనపల్లి పోలింగ్ బూత్ వద్ద ఎన్నికల సామగ్రి సిద్ధం చేసుకుంటున్న సిబ్బంది

భీమడోలు/నిడమర్రు: ఉంగుటూరు నియోజకవర్గంలోని 214 పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బందికి సకాలానికి చేరుకున్నారు. ఈనెల 13న సోమవారం ఉదయం 7 గంటల నుంచి ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. ఉంగుటూరు నియోజకవర్గ ఆర్వో ఎస్ఎస్‌కే ఖాజావలి ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపురం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఎన్నికల సిబ్బంది, సామగ్రితో కేంద్రాలు చేరుకున్నారు. ఎన్నికల అధికారులు సమర్థవంతంగా ఏర్పాట్లు చేయడంతో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది సాయంత్రానికే చేరుకుని ఉపశమనం పొందారు. పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని, ఎన్నికల సామగ్రిని సకాలంలో 50 బస్సుల్లో తరలించారు. అదే విధంగా భీమడోలు మండలంలో 53 పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన షామియానాలను ఏర్పాటు చేసారు. పోలింగ్ కేంద్రానికి సకాలంలో సిబ్బంది చేరుకున్నారు. 1,200 మంది ఓటర్ల ఉన్న ఒక్కొక్క కేంద్రానికి పీవో, ఏపీవోతో పాటు నలుగురు ఓపీవోలు నియమించారు. పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది మండలస్థాయి అధికారులు, బీఎల్వోల సాయంతో వారికి వసతులను సమకూర్చారు. ఇప్పటికే ప్రభుత్వం నాడు– నేడు పథకంలో పాఠశాలల్లో కనీస సదుపాయాలు కల్పించడంతో మహిళాద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బందికి స్థానిక మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులతో అల్పాహారం, భోజన వసతి ఏర్పాటు చేసారు. గతానికి భిన్నంగా పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలు సుందరంగా తీర్చిదిద్దారు. నియోజకవర్గంలోని భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు, గణపవరం మండలాల్లో 214 పోలింగ్ కేంద్రాలకు 2వేల సిబ్బందిని నియమించారు. వారిలో పీవో, ఏపీవో, ఓపీవోలు, మైక్రో పరిశీలకులు, వెబ్ కెమెరామెన్లను నియమించారు. 52 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించిన అధికారులు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా బందోబస్తును సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో గస్తీ ఏర్పా టు చేసారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు నిషేధాజ్ఞలు విధించారు. ఇప్పటికే నియోజకవర్గంలోని 2.06,437 మందికి రూ.2.05 లక్షల మంది ఓటర్లుకు ఓటర్ల స్లిప్పులను అందజేసారు. సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుంది. ఓటర్ల స్లిప్పులతో పాటు గుర్తింపు కార్డులను తీసుకుని వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరారు. పోలింగ్ బూత్ పరిసర ప్రాంతంలో 100 మీటర్లు, 200 మీటర్లు పరిధిని తెలిపేలా ముగ్గుతో బోర్డర్లు వేసారు.

దెందులూరులో వైఎస్సార్‌సీపీ హయాంలో అభివృద్ధి పరుగు

- రూ. 3,400 కోట్ల వ్యయంతో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు
- అబ్బయ్యచౌదరి సత్ప్రవర్తన, నిజాయతీ కలిసొచ్చే అంశాలు
- ప్రజలకు అందుబాటులో ఉండి సత్వరం సమస్యల పరిష్కారం


బలివే వద్ద నిర్మాణంలో ఉన్న వంతెన



దెందులూరులో గ్రామ సచివాలయం


నాడు- నేడులో అభివృద్ధి చెందిన దెందులూరు మండలం కొవ్వలిలోని ఉన్నత పాఠశాల

దెందులూరు: దెందులూరు నియోజకవర్గంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో గత ఐదేళ్లలో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3,400 కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు పూర్తికావడంతోపాటు, సంక్షేమ పథకాలు అమలయ్యాయి. వివిధ పథకాల్లో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ప్రభుత్వం 3,58,840 మందికి రూ.1108.75 కోట్ల మేర లబ్ధి అందించింది. నియోజకవర్గంలో ఐదు జూనియర్ కళాశాలలు, 202 పాఠశాలల అభివృద్ధి, 66 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, 86 గ్రామ సచివాలయాలు, 5 నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లు, 25 వేల మందికి ఇళ్లు, 81 రైతుభరోసా కేంద్రాలు, పీహెచ్‌సీ, సీహెచ్‌సీల అభివృద్ధి, జగన్నాథపురం లిఫ్ట్ ఇరిగేషన్, సీతమ్మ చెరువు ప్రాజెక్టు, బలివే బ్రిడ్జి, శ్రీపర్రు కాజ్‌వే బ్రిడ్జి వంటి ప్రధానంగా అభివృద్ధి పనులు పూర్తయ్యాయి.

ఇంటింటా ఎన్నికల ప్రచారం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నియోజకవర్గమంతా ఇంటింటికీ వెళ్లి తన హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికల్లో భాగంగా రోడ్‌షోలు ద్వారా 4 మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని దెందులూరులో ముఖ్యమంత్రి నిర్వహించిన ×మేమంతా సిద్ధం సభ, బస్సు యాత్రకు లక్షలాదిగా జనం తరలివచ్చారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎంపీలు మిథున్‌రెడ్డి, కోటగిరి శ్రీధర్, దివంగత వైఎస్సార్ సోదరి వైఎస్ విమలారెడ్డి, వైఎస్ థామస్ రెడ్డిలు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కుల సంఘాల నాయకులు, సభ్యులు సమావేశాలు నిర్వహించుకుని ఏకపక్షంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే కొఠారు ప్రచారానికి నియోజకవర్గ పరిధిలో ప్రాంతాలకు అతీతంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వైఎస్సార్‌సీపీకి అన్ని వర్గాల ప్రజల నుంచి విస్తృతంగా మద్దతు లభించింది. అబ్బయ్యచౌదరికి మద్దతుగా తల్లి రాణి, సోదరీమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో 100 రోజులుగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్నేహితుడి కోసం లండన్ నుంచి కొఠారు మిత్రుడు సునీల్ కుమార్ వచ్చి ప్రచారంలో పాల్గొన్నారు. ముంబై, తెలంగాణ, ఇతర రాష్ట్రాల నుంచి పలువురు కొఠారు అభిమానులు, స్నేహితులు వచ్చి దెందులూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సత్ప్రవర్తన, పార్టీ ఇమేజ్, కొఠారుకు కలిసొచ్చే అంశాలు. టీడీపీ గణనీయంగా బలహీనపడటం, ఆపార్టీ అభ్యర్థి తీరు మార్చుకోకుండా ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు, పరుష పదజాలంతో విరుచుకుపడటాన్ని అందరూ గమనిస్తున్నారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వచ్చినప్పుడు సభకు నామమాత్రంగా ప్రజలు హాజరుకావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం నెలకొంది. పోస్టల్ బ్యాలెట్‌తోతోపాటు సోమవారం నిర్వహించే ఎన్నికల్లోనూ అబ్బయ్యచౌదరి క్లీన్‌స్వీప్ దిశగా పయనిస్తున్నారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధునీకరణ

దెందులూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పదోన్నతి, ఆధునీకరణకు రూ. 2.75 కోట్లు వెచ్చించారు. ఆధునిక వైద్య పరికరాలు, వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. వైద్యుల సంఖ్యను పెంచారు. దీంతో గణనీయంగా వైద్యశాలకు వచ్చే రోగుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం 35 పడకల ఆసుపత్రిగా రూపదిద్దుకుంది.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తరువాత ఆ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలమోలు అశోక్‌గౌడ్, కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డీబీఆర్‌కే చౌదరి, చింతమనేని ముఖ్య అనుచరుడు భానుతో పాటు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో అన్నిస్థాయి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వేలాదిగా వైఎస్సార్‌సీపీలోకి చేరి కొఠారు అబ్బయ్యచౌదరి విజయానికి తమ వంతు కృషి చేశారు.

ఆది శంకరాచార్యుడు కారణ జన్ముడు

ఉంగుటూరు: అద్వైత సిద్ధాంత కర్తగా, ఆర్ష ధర్మ సముద్ధరణకు తన రచనలతో ప్రజలను ఉత్తేజ పరచిన జగద్గురువు ఆది శంకరాచార్యుడు కారణ జన్ముడని పలువురు వక్తలు పేర్కొన్నారు. కైకరం గీతామృత వాహినీ సత్సంగం, సీతారామ గీతార్చన భజన మండలి ఆధ్వర్యంలో స్థానిక పార్వతీ సమేత రామమలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదిశంకరాచార్య జయంతిని ఆదివారం నిర్వహించారు. తొలుత శంకరాచార్య చిత్ర పటానికి పూజలు నిర్వహించి, శంకరాచార్య విరచిత స్తోత్ర పారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్సంగ సభ్యులకు శంకరాచార్య జీవితంపై వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఇటీవల శివాలయ విగ్రహాల పునఃప్రతిష్ఠాపనం సందర్భంగా మండల దీక్షగా లలిత సహస్ర నామ పారాయణ చేసిన సత్సంగ మహిళలకు నూతన వస్త్రాలను అందజేశారు. పోటీల్లో ప్రథమ,ద్వితీయ తృతీయ బహుమతులు డి.భాగ్యలక్ష్మి, ప్రవీణ జ్యోతి, ఎం.వెంకటరమణ గెలుచుకున్నారు. సత్సంగ వ్యవస్థాపకుడు కొచ్చర్లకోట శ్రీనివాస్, కార్యదర్శి రుద్రపాక వియ్యేశ్వర శర్మ, సభ్యులు పాల్గొన్నారు.